క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఈదమ్మ దేవాలయ నిర్మాణానికి హైదరాబాద్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ రూ.లక్ష విరాళంగా అందించారు. ఆదివారం హైదరాబాదులో ఆలయ కమిటీ సభ్యులకు ఇచ్చారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.
ఫొటోరైటప్14కెఎల్‌కెవై303: బైరాపూర్‌లో ఈదమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్.

మల్లురవికి మాల మహానాడు మద్దతు

తాడూరు: నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నామని మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మయ్య, గౌరవ అధ్యక్షుడు చంద్రయ్యలు పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు మాల మహానాడు నాయకులు ఆయనను కలిసి సన్మానించారు.

జైభీం దీక్ష విరమణ

నాగర్‌కర్నూల్‌రూరల్: నెల రోజులుగా మహనీయుల ఆశయసాధన అమలు కోసం నాగర్‌కర్నూల్ పట్టణంలో చేపట్టిన జైభీం దీక్షను ఆదివారం విరమించారు. కర్ణాటక రాష్ట్రంలోని రేకులపల్లి గ్రామంలోని బుద్ధవిహార్ వద్దకు వెళ్లి జైభీం దీక్షను విరమిస్తున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్ పేర్కొన్నారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు 50 మంది యువకులతో చేపట్టిన భీందీక్షలో ఎంతో నిష్ఠతో చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవరపాగ బంగారయ్య, కొత్త పరుషరాం, బి విష్ణుమూర్తి, బి రాంచందర్, కొత్తగంగాధర్, వంకేశ్వరం వెంకటస్వామి, వై నిరంజన్, మిద్దె భాస్కర్, పల్లె బంగారయ్య పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



లింగాల: మండలంలోని రాంపూర్‌లో ఇందూ జ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీల అధ్యక్షుడు సాయి శంకర్ శ్రేష్ఠి, మనోహర్ శ్రేష్ఠి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవచింతల అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నిరంజన్, నర్సింహ్మా, సుధాకర్, తిరుపతి, వరుణ్, బుచ్చాచారి, వెంకటయ్య, స్వప్న, రమాదేవి. సుజాత, మంజుల, చంద్రకళ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

అంబలికేంద్రం ప్రారంభం

కొల్లాపూర్: పట్టణంలోని పోస్టాఫీసు ఎదుట రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలికేంద్రాన్ని ఆదివారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహిమూదాబేగం ప్రారంభించారు. కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, కౌన్సిలర్లు నర్సింహ్మారావు, శ్రీదేవిగౌతంగౌడ్, రహీంపాష, రమ్యకుమారి, డాక్టర్ రాముడుయాదవ్, శ్రీలక్ష్మీయాదవ్, మేకల శిరీష యాదవ్ తదితరులున్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో కేసులు నమోదు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి- రాయవరం రోడ్డుపై ఆదివారం వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీలో ఐదుగురు మద్యం తాగి పట్టుబడినట్లు ఎస్‌ఐ జగన్మోహన్ తెలిపారు. కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

సీతారాముల ఉత్సవ విగ్రహాలు అందజేత



పెద్దకొత్తపల్లి: చంద్రకల్‌లోని చింతలరాయుడు ఆలయానికి రూ.1.05 లక్ష విలువ చేసే సీతారామలక్ష్మణ విగ్రహాలను ఆదివారం భక్తులు బొల్గం సంధ్య, శ్రీనివాసులు ఆలయానికి అందజేశారు. దేవాలయంలో హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వేముల సువర్ణశ్రీనివాస్‌గౌడ్, గన్నోజు వేదవతి విష్ణుమూర్తులు, పురోహితుడు శ్రీకాంత్‌శర్మ ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

లింగాల: ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్‌కు చెందిన పెబ్బేటి రాములు(47) మండలంలోని మాగ్దుంపూర్ శివారులో ఓ వ్యక్తికి చెందిన మామిడి తోటను లీజుకు తీసుకొని జీవిస్తున్నాడు. ఈ నెల 11న క్రిమి సంహారక మందును తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా అతడిని వెంటనే నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య గోవిందమ్మ, ముగ్గురు సంతానం ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ జగన్మోహన్ తెలిపారు.



అచ్చంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



ఊర్కొండపేటలో ..



పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లిలో..



ఉప్పునుంతలలో..



లింగాల మండలం రాయవరంలో ..

అంబేడ్కర్‌కు ఘన నివాళి



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ పట్టణంలో కుల, ప్రజాసంఘాలు, రాజకీయ, వామపక్ష పార్టీలు అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
తెలకపల్లి: బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను సాధిద్దామని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డా మల్లురవి అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అచ్చంపేట రూరల్: బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మాల ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
వెల్దండ: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాళులర్పించారు.
కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సూపరింటెండెంట్ శివరాం, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.
చారకొండ: మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. మండలంలోని తిమ్మాయిపల్లి, తుర్కలపల్లి, సిర్సనగండ్ల, జేపల్లి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని జూపల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆ సంఘం అధ్యక్షుడు అర్కంటి రామస్వామి విగ్రహావిష్కరణ చేశారు. మాజీ సర్పంచ్‌లు బాలేమియా, మల్లిశ్వరి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్ ఉన్నారు.
తాడూరు: అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ సంఘం నాయకులు చంద్రయ్య, కురుమయ్య, మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ చింతసత్తి, మాజీ సర్పంచ్ మశన్న పేర్కొన్నారు.
పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు ముష్టిపల్లి, ఆదిరాల, చంద్రకల్, పెద్దకార్పాముల, కల్వకోల్, సాతాపూర్ గ్రామాల్లో అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీటీసీలు మేకల గౌరమ్మ, శశికళ, తదితరులు పాల్గొన్నారు.
ఉప్పునుంతల: మండలంలోని సదగోడు, కాంసానిపల్లి, తాడూరు, మర్రిపల్లి, మామిళ్లపల్లి, వెల్టూరు తదితర గ్రామాల్లో అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు, అధికారులు అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఎంపీపీ తిప్పర్తి అరుణ, ఎస్‌ఐ లెనిన్, అనంతరెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాసులు, రామచంద్రయ్య ఉన్నారు.
లింగాల: మండలంలోని రాయవరంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లంగొండ్ల రాజు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శివ, వెంకటేష్ పాల్గొన్నారు.
బల్మూర్: గోదల్, బల్మూర్, అనంతవరం, బాణాల, జినకుంట, తుమ్మెన్‌పేట తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలతో అలంకరించారు. బాణాలలో అన్నదానం చేశారు.
పెంట్లవెల్లి: మండల కేంద్రంతో పాటు జటప్రోల్, మల్లేశ్వరం, కొండూరు గ్రామాల్లో నాయకులు పాల్గొని అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కోట్ల సురేందర్, ఎర్ర శ్రీను, మూల కుమార్, భరత్‌చంద్ర, హనుమంతు, కేశవులు పాల్గొన్నారు.
కోడేరు: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ, బస్టాండ్‌లో నిర్వహించిన జయంతితో ఆది సోమనాథ్, ఆదికొమ్ము దానయ్య, అబ్దుల్‌ఖరీం హాజరయ్యారు.
దోమలపెంట: గ్రామంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు వి.కిషన్, ఎంపీటీసీ మల్లికార్జున, మోయిజ్, గురువయ్య, బి.ప్రసాద్, శారద హాజరయ్యారు.
కల్వకుర్తి: అంబేడ్కర్ అందరివాడు అని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం అన్నారు. పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విజయ్‌గౌడ్, సూర్యప్రకాష్‌రావు, తాహేర్‌అలీ, శేకర్, రాంపర్వతాలు పలువురు పాల్గొన్నారు.
కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మనోహర చెన్నకేశవులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేశారు.
మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, మాచారం, తుర్కపల్లి, వెంకటేశ్వర్లబావి, వటువర్లపల్లి గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఎంపీటీసీలు రహీం, శ్రీనివాసులు, నాయకులు హన్మంత్‌రెడ్డి, శివాజీ పాల్గొన్నారు.
అమ్రాబాద్: అమ్రాబాద్, పదరలో అధికారికంగా అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.
ఊర్కొండ: ఊర్కొండపేటలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, దళిత, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.
కొల్లాపూర్ రూరల్: కుడికిల్లలో వేర్వేరుగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.
బిజినేపల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగశేఖరరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వెల్గొండ డా. రామలక్ష్మణ్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీలు ఉశన్న, మల్లేష్, కరిగెళ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.
కొల్లాపూర్: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, సీపీఐ రాష్ట్ర నాయకులు ఎస్‌ఎండీ.ఫయాజ్, బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, కాటం జంబులయ్య, కట్టా శ్రీనివాసులు నివాళులు అర్పించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో యువకులు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.



తెలకపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి



తాడూరులో..



పెంట్లవెల్లిలో..



దోమలపెంటలో..



కల్వకుర్తి బీజేపీ కార్యాలయంలో..



మన్ననూరులో నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



ఊర్కొండలో ..



కొల్లాపూర్ మండలం కుడికిల్లలో..



బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో..



బల్మూరులో..



నాగర్‌కర్నూల్‌లో ..



చారకొండ మండలం జూపల్లిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



రామాలయ ఆలయం



ఆలయంలో సీతారామ సమేత లక్ష్మణస్వామి మూల విగ్రహాలు

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. 15 రోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో తాగునీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించినట్లు రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పూజారి భాస్కర్, చిత్తూరు ఇందిరమ్మ తెలిపారు.

బ్రహ్మోత్సవాల వివరాలు

15న పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనం, రాత్రికి అంకురార్పణం, 16న అగ్నిప్రతిష్ఠ, .ద్వజారోహణం, రాత్రికి ఎదర్కోళ్ల సేవ, 17న మధ్యాహ్నం సీతారాములు కల్యాణ మహోత్సవం, 18న హోమం, రాత్రికి హనుమంతు సేవ, 19న వేదపారాయణం, 20న బలిహరణ, వేద పారాయణం, 21న రాత్రికి చిన్న తేరు(పుష్ప రథం) ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అదేవిధంగా 22న రథ ప్రతిష్ఠ, రాత్రికి పెద్ద తేరు(విమాన రథోత్సవం), 23న శుద్ధ పౌర్ణమి రోజు భజన, దైవ కార్యక్రమాలు, సలేశ్వరం క్షేత్రంలో పుణ్యస్నానాలు, 24న బహుళ పాడ్యమి పూర్ణాహుతి, చక్రతీర్థం, పుష్పయాగం, ఏకాంత సేవ, 29న రాత్రికి పొన్న సేవతో బ్రహోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నిలిచిన పాఠశాల భవన నిర్మాణ పనులు



యాదిరెడ్డిపల్లిలో నిలిచిన పాఠశాల భవన నిర్మాణ పనులు

తాడూరు: మండలంలోని యాదిరెడ్డిపల్లిలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా రెండేళ్ల కిందట రూ.23 లక్షల నిధులతో పాఠశాల భవన నిర్మాణ పనులు చేపట్టారు. కొంతమేర స్లాబ్ వరకు నిర్మాణ పనులు చేశారు. అర్ధాంతరంగా పనులు చేయకపోవడంతో పాఠశాల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. 7వ తరగతుల వరకు పాఠశాల కొనసాగుతుండగా దాదాపు 150 పైగా విద్యార్థులు పాఠశాలలో ఉన్నారు. ప్రస్తుతం నడుస్తున్న పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. పనులు వేగంగా పూర్తి చేయాలని స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి నిలిచిన పాఠశాల భవన నిర్మాణ పనులను పునర్‌ప్రారంభించి భవనాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఘనంగా ఈదమ్మ బోనాలు

ఉప్పునుంతల: మండలంలోని తాడూరులో ఆదివారం నిర్వహించిన ఈదమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మోపతయ్య, అనంతరెడ్డి, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎల్లమ్మ అమ్మవారి పండుగ

మండలంలోని కొరటికల్‌లో నిర్వహించిన ఎల్లమ్మ అమ్మవారి పండుగ ఉత్సవంలో అమ్రాబాద్ జడ్పీటీసీ డాక్టర్ అనురాధ హాజరై ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపిరెడ్డి అనురాధ, నాయకులు రఘుపతి రెడ్డి, అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



వెల్దండ: అనుమానిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రవి అన్నారు. ఆదివారం పెద్దాపూర్ గ్రామస్తులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతల సహకారం అందించాలన్నారు. అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే 100 కాల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

పెబ్బేరు రూరల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ఆదివారం బీజేపీ మండల ఇన్‌చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో వనపర్తి మండలంలోని కడుకుంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు.

నల్లమలవాసికి ఉగాది పురస్కారం



పురస్కారం అందుకుంటున్న చందునాయక్

అచ్చంపేట రూరల్: వివిధ సామాజిక రంగాలలో సేవలు అందిస్తున్న అచ్చంపేటకు చెందిన జర్నలిస్టు చందునాయక్‌కు ఆదివారం హైదరాబాదులో ఉగాది పురస్కారం అందజేశారు. పేరుగాంచిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయా రంగాలలో సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న వారిలో 40 మందిని గుర్తించారు. హైదరాబాద్‌లోని బేగంపేట టూరిజం ప్లాజాలో ఉగాది పురస్కారాలు–2024 అందజేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి పెరుగు శ్రీసుధా, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పొన్నూరు మదన్మోహన్, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంతం, పలువురు ప్రముఖులచే అవార్డులు ప్రదానం చేశారు. విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది అవార్డులు అందజేశారు. ఉగాది పురస్కారాల కోసం రెండు రాష్ట్రాల నుంచి 2500 దరఖాస్తులు రాగా వాటిలో నిష్ణాతులైన వారిలో 40 మందిని గుర్తించి అవార్డుకు ఎంపిక చేశామని సంస్థ ఫౌండర్ సత్యవోల రాంబాబు తెలిపారు. జర్నలిజం, ఇన్సూరెన్స్ రంగంతో పాటు ఆయా సామాజిక సేవా రంగాలలో సొసైటీకి అందిస్తున్న సేవలను గుర్తించి తనకు అవార్డు ఇవ్వడం గర్వంగా ఉందని చందునాయక్ ఆనందం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న కౌండిన్యదళ సభ్యులు

పెద్దకొత్తపల్లి: జొన్నలబొగుడ గ్రామానికి చెందిన సూర్యరవిందర్‌గౌడ్ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మండల కౌండిన్య దళ కమిటీ అధ్యక్షుడు ఉదయ్‌గౌడ్ ఆదివారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. పేదలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. భరత్‌గౌడ్, రవిందర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, చంద్రశేకర్‌గౌడ్, సత్యంగౌడ్, శివశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీగా ఆశీర్వదిస్తే సైనికుడిలా పనిచేస్తా..

తాడూరు: ఎంపీగా ఆశీర్వదిస్తే సైనికుడిలా పనిచేస్తానని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి మల్లురవి ఎన్నికల ప్రచార రథయాత్ర చేరుకుంది. మండల ప్రజలు రథయాత్రకు స్వాగతం పలికారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో మల్లురవి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, తాడూరు, తెలకపల్లి జెడ్పీటీసీలు రోహిణి, గోవర్ధన్‌రెడ్డి, సుమిత్ర, బాలయ్య, ఎంపీటీసీ రేణుక, ఎండీ అబీబ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
తెలకపల్లి: మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి డా మల్లురవి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూచౌరస్తాలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి ఉన్నారు. అదేవిధంగా తెలకపల్లి సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య రెండు రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎంపీ అభ్యర్థి మల్లురవి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిలు బాధితుడిని పరామర్శించారు. మాజీ ఎంపీపీ బండ పర్వతాలు తదితరులు ఉన్నారు. ఎంపీపీ కొమ్ము మధు, మాజీ ఎంపీపీ బండపర్వతాలు, జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, స్థానిక కావేరి, శారద పాల్గొన్నారు.
బిజినేపల్లి: మండల కేంద్రంతో పాటు తిమ్మాజిపేట పేటలో నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డా. మల్లురవి రోడ్‌షో నిర్వహించారు.